తులం బంగారం ఏది?

కలెక్టరేట్, ఫిబ్రవరి 28: ఆడబిడ్డల పెండ్లికి కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పిన హామీ ఏమైందని మైనార్టీస్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎండీ యూనస్, సర్దార్ బల్వీందర్‌సింగ్ బుధవారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తామని చెప్పి, కొన్నింటికి మాత్రమే గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం కాంగ్రెస్ వైఖరిని స్పష్టం చేస్తోందని విమర్శించారు.

పోస్టర్ ఆవిష్కరణ

తెలంగాణచౌక్, ఫిబ్రవరి 28: ఆటో డ్రైవర్ల జీవితాల ఆధారంగా నిర్మించిన ఆటో బతుకులు యూట్యూబ్ సీరియల్‌కు సంబంధించిన పోస్టర్‌ను తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అంబాల ప్రభాకర్ బుధవారం నగరంలోని ప్రెస్ భవనంలో ఆవిష్కరించారు. నటుడు రవికుమార్, దర్శకుడు విజయ్‌కుమార్‌ను అభినందించారు. ఆటో యూనియన్ నాయకుడు మద్దె రాజేందర్, నాయకుడు ఎండీ అక్బర్, నటులు కళావతి, రాజయ్య పాల్గొన్నారు.

సంకష్టహర చతుర్థి పూజలు

కరీంనగర్ రూరల్, ఫిబ్రవరి 28: నగునూర్‌లోని దుర్గాభవానీ ఆలయంలో బుధవారం సంకష్టహర చతుర్థిని పురస్కరించుకొని లక్ష్మీగణపతికి ఆలయ ధర్మాధికారి పురాణం మహేశ్వర శర్మ, ప్రధాన అర్చకుడు పవనకృష్ణశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల్లో ఆలయ కమిటీ బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్‌లోని అల్ఫోర్స్ పాఠశాలలో సైన్స్‌డేలో మాట్లాడుతున్న విద్యా సంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి

బోయవాడలోని శ్రీచైతన్య పాఠశాలలో విద్యార్థులు తయారు చేసిన ప్రదర్శనలను తిలకిస్తున్న మధుసూదన్ రెడ్డి, ప్రిన్సిపాల్

కరీంనగర్‌లోని వాణీనికేతన్‌లో వైజ్ఞానిక ప్రదర్శనను తిలకిస్తున్న ట్రస్మా ముఖ్య సలహాదారు శేఖర్‌రావు, తదితరులు

ఘనంగా సైన్స్ దినోత్సవం

- సర్ సీవీ రామన్‌కు ఘన నివాళి
- విద్యాలయాల్లో ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శనలు

కమాన్‌చౌరస్తా/కరీంనగర్ రూరల్/కొత్తపల్లి/జమ్మికుంట/ చొప్పదండి/ మానకొండూర్/ రూరల్/ హుజూరాబాద్ రూరల్ / గంగాధర/ శంకరపట్నం/ చిగురుమామిడి / హుజూరాబాద్‌టౌన్/ తిమ్మాపూర్ రూరల్, ఫిబ్రవరి 28: సర్ సీవీ రామన్ జయంతిని పురస్కరించుకుని జిల్లాలోని విద్యాసంస్థల్లో బుధవారం సైన్స్‌డే ఘనంగా నిర్వహించారు. సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాగా, నగరంలోని వావిలాలపల్లిలో గల అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్ట్స్‌లో అల్ఫోర్స్ సైన్స్ కార్నివాల్ నిర్వహించగా, విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వీ నరేందర్ రెడ్డి ప్రారంభించారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి. బోయవాడలోని శ్రీ చైతన్య పాఠశాలలో సైన్స్‌ఎక్స్‌పో కార్యక్రమం నిర్వహించగా, ఎస్సారార్ విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి, ఏజీఎం రాజు, ప్రిన్సిపాల్ ఎన్ పద్మజా రెడ్డి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. వావిలాలపల్లిలోని శ్రీచైతన్య పాఠశాలలో వేడుకలను ఎస్‌యూ కెమిస్ట్రీ విభాగం హెచ్‌వోడీ డాక్టర్ నమ్రత, ప్రిన్సిపాల్ మానస ప్రారంభించారు. అలాగే, భగత్‌నగర్‌లోని భగవతి పాఠశాలలో సైన్స్ డేను చైర్మన్ రమణారావు, కరస్పాండెంట్ విజయలక్ష్మి ప్రారంభించారు. మంకమ్మతోటలోని సిద్ధార్థ పాఠశాలలో వేడుకలను విద్యాసంస్థల అకాడమిక్ డైరెక్టర్ శ్రీపాల్ రెడ్డి ప్రారంభించారు. హనుమాన్‌నగర్‌లోని బ్లూబెల్స్ పాఠశాలలో విద్యార్థులు తయారు చేసిన ప్రదర్శనలను ప్రిన్సిపాల్ జంగ సునీత-మనోహర్ రెడ్డి పరిశీలించి, అభినందించారు. జాన్సన్ గ్లోబల్ పాఠశాలలో 'అన్వేష్-24' పేరిట నిర్వహించిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పాఠశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగల సంతోష్ రెడ్డి పాల్గొన్నారు. కరీంనగర్, అల్గునూర్‌లోని పారమిత విద్యా సంస్థల్లో సైన్స్ డేను విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ప్రసాద్ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో విద్యాసంస్థల డైరెక్టర్లు, ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కరీంనగర్ రూరల్ మండలం చామనపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శనను ప్రధానోపాధ్యాయుడు లక్ష్మారెడ్డి ప్రారంభించారు. సెక్టోరియల్ అధికారి ఆంజనేయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. పద్మనగర్‌లోని మానేరు పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్‌ఫెయిర్‌ను విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి ప్రారంభించారు. విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీతా రెడ్డి, ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. వాణీనికేతన్ పాఠశాలలో ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనను డైరెక్టర్ రేణుక, ట్రస్మా ముఖ్య సలహాదారు యాదగిరి శేఖర్‌రావు ప్రారంభించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది హన్మంతరావు, నీలకంఠం, సందీప్ జేసన్, అధ్యాపకులు పాల్గొన్నారు. జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో మండల విద్యాధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ సైన్స్ దినోత్సవానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాధికారి వీఎస్ జనార్దన్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు 100కు పైగా ఎగ్జిబిట్స్ ప్రదర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీఈవో మాట్లాడుతూ, విద్యార్థులను గొప్పగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయుల పనితీరును అభినందించారు. సైన్స్ ప్రదర్శనలతో విద్యార్థుల్లోని సృజనాత్మకత వెలుగులోకి వస్తుందన్నారు. కార్యక్రమంలో పట్టణంలోని 13 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల నుంచి వెయ్యి మంది విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు. చొప్పదండి మండలం రుక్మాపూర్ ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ రమేశ్, రేవెల్లి పాఠశాలలో హెచ్ఎం ఆనందం ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సీవీ రామన్ చేసిన ప్రయోగాలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే పరిశీలనాత్మక, ప్రయోగాత్మక, పరిశోధనాత్మక దృక్పథాన్ని పెంకోవాలని సూచించారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ముల్కల కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. మానకొండూర్‌లోని చాణక్య ఉన్నత పాఠశాలలో విద్యార్థులు 35 రకాల వర్కింగ్ మోడల్స్ తయారు చేసి, వాటి పనితీరును వివరించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఆడెపు రవీందర్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. మానకొండూర్ మండలం ఊటూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు 33 ప్రయోగాలను రూపొందించి ప్రదర్శించగా, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ సర్పంచ్ ఎనగందుల సుదర్శన్ వారిని అభినందించారు. అనంతరం సైన్స్ ఉపాధ్యాయులు భుజన్ చందర్, కిషన్‌ను ప్రధానోపాధ్యాయిని స్వరూపారాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. అలాగే దేవంపల్లి సోషల్ వెల్ఫేర్ కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ వైజ్ఞానిక దినోత్సవాన్ని నిర్వహించారు. హుజూరాబాద్ మండలం సింగాపూర్ వీఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు రూపొందించిన ప్రయోగాలను ప్రదర్శించగా, ప్రిన్సిపాల్ డాక్టర్ వీవీఎన్ హనుమ కుమార్, అధ్యాపకులు తిలకించి వారిని అభినందించారు. వైజ్ఞానిక శాస్త్ర ప్రాముఖ్యతను ప్రిన్సిపాల్ విద్యార్థులకు వివరించారు. గంగాధర వివేకానంద లిటిల్ జీనియస్ పాఠశాలలో నిర్వహించిన సైన్స్‌ఫెయిర్‌కు ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి వేణుకుమార్ హాజరయ్యారు. విద్యార్థులు తయారు చేసిన సైన్స్ నమూనాలను పరిశీలించి అభినందించారు. పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మారెడ్డి, ప్రిన్సిపాల్ ఉషారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. శంకరపట్నం మండలంలోని పలు పాఠశాలల్లో సైన్స్ డే సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మొలంగూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు స్వయంగా తయారు చేసిన పలు వైజ్ఞానిక సంబంధిత ఎగ్జిబిట్స్ ప్రదర్శించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు వైజ్ఞానిక, క్విజ్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం నీరజ, ఉపాధ్యాయులు గీతారాణి, బాబు, శ్రీనివాస్, ఆదిలక్ష్మి, శారద, భాగ్యలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు. చిగురుమామిడి మండలం ఇందుర్తి జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులు ఎగ్జిబిట్స్ రూపొందించి ప్రదర్శించగా, విద్యా కమిటీ చైర్మన్ ఆఫ్రిన్, పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు తిరుపతి, బ్యాంక్ అధికారులు తిలకించి వారిని అభినందించారు. విద్యార్థులకు సైన్స్ క్విజ్ నిర్వహించారు. ఉపాధ్యాయులు మంజుల, తిరుపతి, రామలింగాచారి, ఓదెలు కుమార్, మాధవి, రఘుపతి రెడ్డి, పవన్ కుమార్, ఆరిఫ్ హుస్సేన్, సరిత, రమాదేవి పాల్గొన్నారు. హుజూరాబాద్ పట్టణంలోని వివేకవర్ధిని, విజ్ఞాన్ మాంటిస్సోరి, టెట్రా, శ్రీకాకతీయ పాఠశాలలో, మహాత్మా జ్యోతిరావు పూలే(బాలుర) పాఠశాలలో, జడ్పీహెచ్ఎస్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఫెయిర్‌ను ఎంఈవో కేవీ నర్సింహారెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్, ట్రస్మా స్టేట్ చీఫ్ అడ్వైజర్ యాదగిరి శేఖర్‌రావు, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు కోరెం సంజీవరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమాల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, గీతాషాజు, కోటేశ్వర్, డైరెక్టర్ షాజు థామస్, హెచ్ఎంలు ఎస్ అనురాధ, మల్లెంపాటి శ్రీధర్, కొండబత్తిని శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. తిమ్మాపూర్‌లోని శ్రీ చైతన్య పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ఎంఈవో శ్రీనివాస్ రెడ్డి హాజరై తిలకించారు. ఏజీఎం రాజు, పాఠశాల ప్రిన్సిపాల్ రవీందర్ రెడ్డి, కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్, విజయలక్ష్మి, నూరి, డీన్ విజయ్ కృష్ణ, ఇన్‌చార్జిలు మమత, కృష్ణవేణి, ఏవో జ్యోతిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మానేరు పాఠశాలలో ప్రదర్శనలను తిలకిస్తున్న విద్యా సంస్థల చైర్మన్ అనంతరెడ్డి, తదితరులు



హుజూరాబాద్ రూరల్: సింగాపూర్ వీఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో పరిశోధనలను చూస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

గంగాధర: వివేకానంద లిటిల్ జీనియస్ పాఠశాలలో సైన్స్ ఫెయిర్‌ను తిలకిస్తున్న ఎంఈవో వేణుకుమార్

త్యాగానికి మారుపేరు సేవాలాల్ మహారాజ్

మాట్లాడుతున్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్, పక్కన మేయర్ సునీల్‌రావు, తదితరులు

- ఎమ్మెల్యే గంగుల కమలాకర్

కార్పొరేషన్, ఫిబ్రవరి 28: త్యాగానికి మారుపేరు సంత్ సేవాలాల్ మహారాజ్ అని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పేర్కొన్నారు. నగరంలోని సప్తగిరికాలనీలో గల సేవాలాల్ మందిరంలో బుధవారం సేవాలాల్ జయంత్యుత్సవాలు నిర్వహించారు. కాగా, సేవాలాల్ చిత్రపటానికి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సేవాలాల్ జీవితచరిత్రను భావితరాలకు అందించాలన్నారు. నగరంలో సేవాలాల్ మందిరం, భవన నిర్మాణానికి రూ.30 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మేయర్ యాదగిరి సునీల్‌రావు, ఎంపీటీసీ తిరుపతినాయక్, ఉత్సవ కమిటీ నాయకులు లక్పతి, భాస్కర్, డీటీ నాయక్, భీమా సాహెబ్, తిరుపతి, రాజు, రవి, సంతోష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ 'ప్రథమ' పరీక్షలు ప్రారంభం

కరీంనగర్‌లో పరీక్షకు హాజరైన విద్యార్థితో మాట్లాడుతున్న కలెక్టర్ పమేలా సత్పతి

కమాన్‌చౌరస్తా, ఫిబ్రవరి 28: జిల్లా వ్యాప్తంగా ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. జిల్లాలో ఏర్పాటు చేసిన 56 కేంద్రాల్లో జనరల్‌లో 15,852 మంది, ఒకేషనల్‌లో 1712 మంది మొత్తం 17,564 విద్యార్థులకు గానూ 16,996 మంది పరీక్షకు హాజరవ్వగా, 568 మంది గైర్హాజరయ్యారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అధికారులు ప్రత్యేక సౌకర్యాలు కల్పించారు. కేంద్రాలకు వచ్చిన విద్యార్థులను వెంటవెంటనే లోపలికి పంపించారు. జిల్లా వ్యాప్తంగా అధికారులు సీసీ కెమెరాల నిఘా మధ్య ప్రశ్న పత్రాలు తెరిచి, పరీక్షా కేంద్రాల్లోకి పంపారు. జిల్లా కేంద్రంలోని బాలికల జూనియర్ కళాశాలలో పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడారు. అలాగే, పలు కేంద్రాలను డీఐఈవో జగన్‌మోహన్ రెడ్డి, అధికారులు ప్రత్యేకంగా పరిశీలించారు. కాగా, హుజూరాబాద్‌లో మైనార్టీ బాలుర జూనియర్ కళాశాలలో ఒకరిపై మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు చేసినట్లు అధికారులు వివరించారు.

మానకొండూర్/ రూరల్/ హుజూరాబాద్‌టౌన్/ గంగాధర/వీణవంక/ తిమ్మాపూర్, ఫిబ్రవరి 28: మానకొండూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంలో 108 మంది విద్యార్థులకు గానూ 106 మంది పరీక్షకు హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ శ్రీధర్ తెలిపారు. దేవంపల్లి సోషల్ వెల్ఫేర్ పాఠశాల, కళాశాలలో మొత్తం160 విద్యార్థులకు గానూ 151 మంది పరీక్షలకు హాజరయ్యారని చీఫ్ సూపరింటెండెంట్ కే శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. హుజూరాబాద్ పట్టణంలోని మూడు పరీక్షా కేంద్రాల్లో 892 మంది విద్యార్థులకు గానూ 57 మంది గైర్హాజరైనట్లు ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ నిర్మల, కుమారస్వామి వేణుమాధవ్ తెలిపారు. గంగాధర మండలంలో నాలుగు కేంద్రాల్లో 909 మంది విద్యార్థులకు గానూ 880 మంది పరీక్ష రాయగా, 29 మంది గైర్హాజరయ్యారు. వీణవంక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 162 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా, ఇద్దరు గైర్హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ రాజిరెడ్డి తెలిపారు. తిమ్మాపూర్ మండలంలోని నాలుగు సెంటర్లలో మొత్తం 1415 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా 1393 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. అన్ని సెంటర్లు కలిపి 24మంది గైర్హాజరయ్యారు.

సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

జమ్మికుంట, ఫిబ్రవరి28: మున్సిపల్ పరిధిలోని హౌసింగ్‌బోర్డుకాలనీలోగల శ్రీలక్ష్మీగణపతి షిర్డీసాయిబాబా ఆలయ వార్షికోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ఆలయ అర్చకులు సముద్రాల ప్రసాదాచార్యులు, సముద్రాల కిశోరాచార్యులు ప్రత్యేక పూజలు చేశారు. అన్నదానం, పల్లకీసేవ, తేజ్‌హారతి, పవళింపు సేవతో కార్యక్రమలు ముగిశాయి. వార్షికోత్సవం సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఆలయ కమిటీ భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319447-All

PLOT FOR SALE

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720.
NT-313892

CHANGE OF NAME

★I, CHINTA KRANTHIKUMAR, R/o. 7-1-740/2, Mankammathota, Karimnagar, TS, have Changed My Name CHINTHA KRANTHI KUMAR, S/o. Bairaiah.
NT-311641

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 91827 77571
91827 77194

నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు

ముకరంపుర, ఫిబ్రవరి 28: వేసవిలో నిరంతర విద్యుత్ సరఫరా కోసం యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసినట్లు ఎన్పీడీసీఎల్ కరీంనగర్ సర్కిల్ ఎస్ఈ వడ్లకొండ గంగాధర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 185 ఓవర్ లోడ్ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లను గుర్తించినట్లు తెలిపారు. రూ.4కోట్లతో ఒద్యారం, ఖాజీపూర్‌లో 33/11కేవీ సబ్ స్టేషన్లను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. జిల్లా కేంద్రాల్లో కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్ 94408 11444 ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. వినియోగదారులు తమ సమస్యలను తెలియజేస్తే పరిష్కరిస్తామని తెలిపారు.

ఘనంగా టైలర్స్ డే

కార్పొరేషన్/తెలంగాణచౌక్/హుజూరాబాద్‌టౌన్, ఫిబ్రవరి 28: జిల్లా వ్యాప్తంగా బుధవారం టైలర్స్ డే ఘనంగా నిర్వహించారు. నగరంలోని సంఘ కార్యాలయంలో జిల్లా మేరు సంఘం నాయకులు కేక్ కట్ చేసి, వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పెండ్యాల మహేశ్‌కుమార్, రాములు, మాడిశెట్టి నందగోపాల్, కిరణ్, ఓదెల లక్ష్మీనారాయణ, రాజు, శ్రీను, వెంకటేశ్, అజయ్, సురేశ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. నగరంలోని బీసీ సంక్షేమ సంఘ కార్యాలయంలో మేరు యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మంతెన కిరణ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. నాయకులు దొగ్గలి శ్రీధర్, రమేశ్, కిశోర్, సంజీవ్, శ్రీనివాస్ పాల్గొన్నారు. హుజూరాబాద్ పట్టణంలో సీనియర్ దర్జీ దామోదర్‌ను సత్కరించారు. టైలర్స్ అసోసియేషన్ నాయకులు దిల్ శ్రీనివాస్, కొత్తకొండ శంకర్,రజినీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల విచారణ

గంగాధర, ఫిబ్రవరి 28 : మధురానగర్ లో బుధవారం పోలీసులు విచారణ జరుప డం చర్చనీయాంశంగా మారింది. గ్రామ పం చాయతీ పరిధిలోని సర్వే నం.965లో కరీంనగర్ సీపీ కార్యాలయం నుంచి వచ్చిన పో లీస్ అధికారులు విచారణ చేశారు. సర్వే నం బర్ పరిధిలో ఇండ్లు నిర్మించుకున్న వారిని విచారించి వివరాలను సేకరించారు. కాగా, ఓ వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేసినట్లు గ్రామస్తులు చర్చించుకున్నారు. పోలీసులు వివరాలు వెల్లడించలేదు.

కడుపు కాలి రోడ్డెక్కినం..

- మాపై బురదజల్లితే ఊరుకోం
- దళిత బంధు సాధన సమితి నాయకులు

జమ్మికుంట, ఫిబ్రవరి28: 'దళిత బంధు రెండో విడుత నిధుల విడుదల కోసం కలెక్టరేట్‌కు వెళ్లినం. ప్రజావాణిలో దరఖాస్తు చేయాలనుకున్నం. మాపై కొందరు నాయకులు పోలీసులకు తప్పుడు సమాచారం ఇచ్చిన్రు. అక్రమంగా అరెస్టు చేయించిన్రు. పైగా మాకు స్థానిక ఎమ్మెల్యే మద్దతుందని తప్పుడు ప్రచారం చేస్తున్నరు. మా వెనుకా.. ముందూ ఎవరూ లేరు. కడుపుకాలి రోడ్డెక్కినం. మాపై బురదజల్లె నాయకుల్లారా ఖబడ్దార్. మీ వైఖరి మార్చుకోండి. లేకపోతే ఇళ్లను ముట్టడిస్తం. వచ్చే ఎన్నికల్లో తిరగనివ్వం. రాజకీయ నాయకులు జెండాలు పక్కనబెట్టి దళిత జాతి పక్షాన నిలవాలే..' అంటూ దళిత బంధు సాధన సమితి నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలో విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడారు. దళిత బంధు రెండో విడుత వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. శాంతియుతంగా ప్రజావాణిలో దరఖాస్తు చేసే అవకాశం కూడా లేకుండా చేయడం సిగ్గుచేటన్నారు. ఓ ఎమ్మెల్యే మద్దతు ఉందని పత్తి కృష్ణారెడ్డి ఆరోపించడాన్ని తప్పుబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు న్యాయం చేయాలని, రెచ్చగొట్టే ప్రయత్నాలు మానుకోవాలని హితవు పలికారు. కృష్ణారెడ్డి నోరు అదుపులో పెట్టుకోకుంటే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఇక్కడ నాయకులు సురేశ్, రాజేశ్, నరేశ్, రాకేశ్, ఆకాశ్, నాగరాజు, సతీశ్, దక్షిత్, తదతరులున్నారు.

చదువుకు పేదరికం అడ్డుకాదు

మానకొండూర్ రూరల్, ఫిబ్రవరి 28: చదువుకు పేదరికం అడ్డు కాదని, కష్టపడి చదివితే ఎవరైనా ఐఏఎస్, ఐపీఎస్ కావచ్చని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శ్రీనివాస్ నగర్‌లోని కస్తూర్బా విద్యాలయంలో బుధవారం రాత్రి పీపుల్స్ ఫర్ ఇండియా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నీల్ బట్టే సన్నాట సినిమాను ప్రదర్శించారు. ఈ సందర్భంగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు చదువులో రాణించాలనే ఉద్దేశంతో ఈ సినిమాను ప్రదర్శించామని తెలిపారు. సినిమాలో పని మనిషి బిడ్డ ఐఏఎస్ సాధించి చూపుతుందని, ఆ పట్టుదల విద్యార్థుల్లో కలుగాలని ఆకాంక్షించారు. గంటపాటు సినిమాను కలెక్టర్ తిలకించారు. డీఈవో జనార్దన్ రావు, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జీసీడీవో కృపారాణి, రూరల్ ఐసీడీఎస్ సీడీపీవో సబితా కుమారి, పీపుల్స్ ఫర్ ఇండియా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి అరవింద్, కస్తూర్బా ప్రిన్సిపాల్ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన

తిమ్మాపూర్, ఫిబ్రవరి28: ఎల్ఎండీ కాలనీలో గల శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ ఎయిడ్స్ ప్రివెన్షన్ అండ్ కంట్రోల్ బోర్డు సంయుక్తంగా విద్యార్థులకు ఎయిడ్స్ నివారణ చర్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కంట్రోల్ బోర్డు జిల్లా మేనేజర్ సురేందర్ రెడ్డి హెచ్ఐవీ, ఎయిడ్స్ మధ్య వ్యత్యాసాన్ని వివరించారు.

స్వధార్ హోం పరిశీలన

కలెక్టరేట్, ఫిబ్రవరి 28: నగరంలోని స్వధార్ హోం, ప్రభుత్వ వృద్ధాశ్రమం, దివ్యాంగుల వసతి గృహాన్ని బుధవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సివిల్ జడ్జి వెంకటేశ్ పరిశీలించారు. ఆశ్రమాల్లో అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. అనంతరం వృద్ధులు, దివ్యాంగులు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లీగల్ ఏయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేశ్ పాల్గొన్నారు.

సీఐల బదిలీ

రాంనగర్, ఫిబ్రవరి 28: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పోలీస్ శాఖలో పలువురు సీఐలను బదిలీ చేస్తూ ఐజీ ఉత్తర్వులు జారీ చేశారు. కరీంనగర్ టూటౌన్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్ పీసీఆర్‌కు, త్రీటౌన్ సీఐ శ్రీనివాస్‌ను స్పెషల్ బ్రాంచి-2కు, బిల్ల కోటేశ్వర్‌ను స్పెషల్ బ్రాంచి-2 నుంచి టాస్క్‌ఫోర్స్‌కు, ఎం వెంకటనర్సయ్యను టాస్క్‌ఫోర్స్ నుంచి సీసీఆర్‌బీకి బదిలీ చేశారు. వీరి స్థానంలో టూటౌన్ ఇన్‌స్పెక్టర్‌గా రమేశ్, త్రీటౌన్ ఇన్‌స్పెక్టర్‌గా వై చంద్రశేఖర్‌గౌ